# 2022 ఏప్రిల్‌లో కొత్త పాలకవర్గం...

2017 ఏప్రిల్ 12న ముద్ర అగ్రికల్చర్ & స్కిల్ డెవలప్‌మెంట్ మల్టీస్టేట్ కో-ఆపరేటివ్ సొసైటీ లిమిటెడ్‌కు కేంద్ర వ్యవసాయ మంత్రిత్వశాఖనందలి సెంట్రల్ కో-ఆపరేటివ్ రిజిస్ట్రార్ అనుమతి ఇచ్చారు. నిబంధనల మేరకు ప్రతి ఐదు సంవత్సరాలకు ఒకసారి సొసైటీ సభ్యుల చేత ఎన్నిక కాబడే నూతన పాలకవర్గం ఏర్పడాలి. ఇందుకు ఇప్పటి నుంచీనే కసరత్తు చేస్తూ... జనవరి, ఫిబ్రవరి నెలలనందు సెంట్రల్ కో-ఆపరేటివ్ రిజిస్ట్రార్ అనుమతితో రాబోయే పాలకవర్గానికి సంబంధించి ఎన్నికల అధికారిని నియమించి  అర్హులైన సభ్యులను ఓటర్లుగా గుర్తిస్తూ... ఓటర్ల జాబితా తయారు చేస్తారు. జనవరి, ఫిబ్రవరి, మార్చి నెలలనందు ఛైర్మన్ హోదాలో సభ్యులకు చెల్లించవలసిన బకాయిలు దాదాపు చెల్లించి క్లీన్ ఇమేజ్‌తో మార్చి 30న నేను కూడా ఛైర్మన్ బాధ్యతల నుంచి తప్పుకుంటూ రాజీనామా చేయబోతున్నాను. ఏప్రిల్ నెలలో జరిగే ఎన్నికలనందు నేను పోటీ చేయవచ్చు, చేయకపోవచ్చు. మెజార్టీ సభ్యులు ఒత్తిడి చేస్తే... ఎన్నికల నందు పోటీ చేసి మళ్లీ ఛైర్మన్‌గా ఎన్నికవుతాను.  సెంట్రల్ కో-ఆపరేటివ్ యాక్ట్-2002 నిబంధనల మేరకు ఛైర్మన్ రెండు పర్యాయములు.. వరుసగా 10 సం॥రాలు పైబడి కొనసాగకూడదు. వచ్చే పాలకవర్గంలో నేను ఛైర్మన్‌గా కొనసాగినా.. కొనసాగకపోయినా... ఎంతో పవిత్ర ఆశయంతో ప్రారంభించిన ఈ సొసైటీకి ఇప్పుడున్న ఆస్తులకు బలమైన ఆర్థిక మూలాలు కల్పించి, దోచుకున్న దొంగలకు శిక్షలు వేపించి, నమ్ముకున్న ఉద్యోగులకు శాశ్వతకాలం ఓ దారి చూపించాలనేది నా లక్ష్యం.

**- ఛైర్మన్**